

2లో

## టీడీపీ లో చేరిన వైసీపీ కుటుంబాలు

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 27 బుధవారం సంపుటి : 27 సంచిక : 283

# అట్టహాసంగా ప్రారంభమైన ఆడుదాం ఆంధ్ర

**- జిల్లా నుంచి రెండు లక్షల రిజిస్ట్రేషన్లు - కలెక్టర్ దినేష్ కుమార్**





2లో

అగ్ని న్యూస్, ఒంగోలు: ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు జిల్లాలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల లోనూ జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తూ ప్రజాప్రతినిధులు, వి.ఐ.పి.లు, ప్రతిష్టాత్మక పోటీలలో విజేతలైన క్రీడాకారుల సమక్షంలో పండుగవాతావరణంలో ఈక్రీడలకు అంకురార్పణ చేశారు.జిల్లా కేంద్రం ఒంగోలులో కలెక్టరేట్ నుంచి మినీ స్టేడియం వరకు రెండు కిలోమీటర్ల పొడవైన జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు.ర్యాలీని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు.పోలీసు బ్యాండ్ వాయిద్యాల మధ్య క్రీడా జ్యోతిని పట్టుకుని కలెక్టర్ ముందుకు సాగగా ట్రైనీ కలెక్టర్ శౌర్య మన్ పటేల్,ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు ఆర్.డి.ఓ.. విశ్వేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు,డి.ఎస్.డి.ఓ.రాజ రాజేశ్వరి, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి కె.వనజ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ పోటీలలో ప్రతిభ చాటి 'ఆడుదాం ఆంధ్రాకు' జిల్లా తరపున అంబాసిడర్లుగా ఉన్న మనోజ్ఞాయి,హిమాంషా, శ్రీలక్ష్మి, భక్త ధృవుడు ఆయనతో కలిసి నడిచారు. సుమారు మూడు వేల మంది నగర ప్రజలు, స్వయం సహాయక సంఘాల మహిళలు, వివిధ కళాశాలల విద్యార్థులు ఈర్యాలీలో పాల్గొని ఈ ఆటల పోటీల పట్ల తమ

## క్రీడాకారులను ఉన్నతంగా నిలబెట్టడమే ఆడుదాం ఆంధ్రా లక్ష్యం

**- మంత్రి సురేష్**



2లో

## ఉల్లాసంగా...ఉత్సాహంగా అడుదాం ఆంధ్ర కార్యక్రమం



అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండల కేంద్రం పెద్దారవీడు లో మంగళవారం ఎంపీడీవో రాజకుమార్ ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని సర్పంచి దుగ్గెం చెన్నమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పీడీ శీనారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా

5లో

## వైభవంగా దత్త జయంతి వేడుకలు



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని నెహ్రూ బజార్ లోని శ్రీ శిరిడి సాయిబాబా మందిరం  నందు దత్త జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. 108 మంది మహిళలతో కలశ పూజ చేసి సాక్షాత్తు దత్త అవతారంగా వెలసిన ఔదుంబర వృక్షానికి అభిషేకం నిర్వహించారు. అనంతరం శాశ్విత ఉభయ దారులైన సకల నరసింహులు, వీరి ధర్మపత్ని నాగలక్ష్మిచే దత్తునికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, దత్త హెూమం, పూర్ణాహుతి నిర్వహించారు. ఆ తదుపరి సుమారు 400 మంది భక్తులకు అన్నదానం నిర్వహించినారు. సాయంత్రం మైనంపాటి ప్రసాద్ చే దత్త జయంతి విశిష్టత గురించి ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పేరం  సత్యనారాయణ,కార్యదర్శి గోపాలుని హరిహరరావు, కోశాధికారి పి.వీ.ఎల్.ఎన్వి నాగరాజు,రామడుగు గోపి, పవన్, విజయ్, మోహన్, కరీం తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ ను కలిసిన
### ఎస్సీవికె నిలయం ప్రతినిధులు



అగ్ని న్యూస్,మార్కాపురం: ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనాను, రీడింగ్ రూమ్ కమిటీ అధ్యక్షులు సుబ్బారావు,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, కొప్పురపు వెంకట కృష్ణ నిలయం కార్యదర్శి గుంటక సుబ్బారెడ్డి ,టిడిపి అధికార ప్రతినిధి నిలయం ఉపాధ్యక్షులు శాసనాల వీరబ్రహ్మం, కోశాధికారి మల్లికార్జున రావు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఎస్ సి వి కే నిలయం రీడింగ్ రూం తరపుర వారిని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సన్మానించారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో:

## టీడీపీ లో చేరిన వైసీపీ కుటుంబాలు

అగ్ని న్యూస్, కొనకనమిట్ల:  మండలంలోని గార్లదిన్నె గ్రామంలో  మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి సమక్షంలో వైసిపి కి చెందిన 10 కుటుంబాలు  తెలుగుదేశం పార్టీలో చేరాయి.గార్లదిన్నె గ్రామంలోని ఎస్సీ పాలెం లో గ్రామస్తులు మాజీ శాసనసభ్యులుకందుల నారాయణ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం అయన క్రిస్మస్ కేక్ ను కట్ చేసి అందరికీ పంచిపెట్టి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సిరిపురపు యహెూన్, సిరిపురపు గ్రేసమ్మ, మొండితోక రమేష్, మొండితోక రాణి, పట్నం చిన కాశయ్య, దూదేకుల ఖాసీం తదితర 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు,క్రిస్టియన్ సోదరీ సోదరీమణులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన ఆడుదాం ఆంధ్ర

ఆసక్తిని వ్యక్తం చేశారు. కలెక్టరేట్ నుంచి మినీ స్టేడియం వరకు రోడ్డుకు ఓ వైపున జాతీయ జెండాను పట్టుకుని వీరు నడుస్తుండగా నగర వాసులు ఆసక్తిగా తిలకించారు.మినీ స్టేడియంలో జాతీయ జెండాను, శాప్, ఆడుదాం ఆంధ్రా జెండాలను కలెక్టర్, ట్రైనీ కలెక్టర్, మేయర్ ఆవిష్కరించారు. అనంతరం ఈ పోటీలలో పాల్గొంటున్న వారిని ఉద్దేశించి వారు ప్రసంగించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో తొలిసారి గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ ఆటల పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. జిల్లాలో వీటిల్లో పాల్గొనడానికి రెండు లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు చెప్పారు.ఈ పోటీల కోసం జిల్లా వ్యాప్తంగా 550 మైదానాలను సిద్ధం చేశామన్నారు. సచివాలయ స్థాయిలో గెలిచిన వారు మండల స్థాయిపోటీలలో, అక్కడ గెలిచిన వారు నియోజకవర్గ స్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. నియోజకవర్గ, ఆపై స్థాయిలో జరిగే పోటీలను ప్రొఫెషనల్ స్పోర్ట్స్ కిట్స్తో నిర్వహిస్తామన్నారు. దీనికోసం 28,000 కిట్స్ ఇప్పటికే పంపిణీ చేశామన్నారు.వచ్చే 45 రోజుల పాటు పండుగ వాతావరణంలో ఈ పోటీలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామన్నారు. మేయర్ మాట్లాడుతూ క్రీడలద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు. నేటి జనరేషన్ స్మార్ట్ ఫోన్లకు, కంప్యూటర్లకు అతుక్కు పోతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రీడల ద్వారా సమాజంతో మమేకమయ్యే అవకాశం లభిస్తుందని, మానవ సంబంధాలు మెరుగుపడతాయని ఆమె అన్నారు.ప్రతి ఇంటి నుంచి ఒక స్పోర్ట్స్ పర్సన్ తయారు కావాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ దిశగా క్రీడలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఒంగోలు నగరంలో 15 మైదానాలను ఈ పోటీల కోసం సిద్దపరిచామన్నారు.ఈ కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షలు కుర్రా భాస్కరరావు, కార్పొరేటర్లు పసుపులేటి విజయలక్ష్మి, ఈదర వెంకట సురేష్, ఆడుదాం ఆంధ్రా జిల్లా కో-ఆర్డినేటర్ వై. శీనయ్య, పి.డి.లు ఎం.మోహన్ రావు, పి. శివశంకర్, ఎస్.సురేష్,కోచ్ లు పి.వేణు, బి.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా త్రిపుల్ ఐ.టి. విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాల డెమోను వీరు వీక్షించారు. అనంతరం కలెక్టర్, ట్రైనీ కలెక్టర్, మేయర్, మున్సిపల్ కమిషనర్, డి.ఎస్.డి.ఓ..డి.ఎస్.జి.ఎఫ్. కార్యదర్శి, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులువాలీబాల్, బ్యాడ్మింటన్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు కలెక్టర్ బ్యాటింగ్, బౌలింగ్ వేసి క్రికెట్ క్రీడాకారులలో స్ఫూర్తిని నింపారు.

## క్రీడాకారులను ఉన్నతంగా నిలబెట్టడమే ఆడుదాం ఆంధ్రా లక్ష్యం

అగ్ని న్యూస్, మార్కాపురం: క్రీడలలో ప్రతిభ చూపే మెరికలను  గుర్తించి వారికి సానబెట్టి వారిని ఉన్నతంగా నిలబెట్టడమే ఆడుదాం ఆంధ్రా లక్ష్యమని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి సురేష్ అన్నారు.ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగాచేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంను మంగళవారం ఆయన జెసి శ్రీనివాసులు, ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి తో కలిసి ప్రారంభించారు.మార్కాపురం గడియార స్తంభం సెంటర్ వద్దగల వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతంరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ , శాసనసభ్యులు కే పి నాగార్జున రెడ్డి, జెసి శ్రీనివాసులు,మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళి కృష్ణ,సబ్ కలెక్టర్ మీన రాహుల్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ కార్యక్రమం తో ప్రతిపక్షాలకు సైతం ఆట మొదలైందని, ప్రతీ ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని చాటుతూ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలని కోరారు.అనంతరం ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి క్రీడల్లో పాల్గొనే ఆటగాళ్లతో ముచ్చ టించారు. మార్కాపురం  మున్సిపాలిటీకి మంజూరు అయిన 3 నూతన సెప్టిక్ ట్యాంక్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ గిరి కుమార్ ,వైస్ చైర్మన్లు ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్ , ఎంపీపీ అరుణా చెంచి రెడ్డి,డియల్డీఓ సాయికుమార్,ఎంపీడీవో తోట చందన,మండల విద్యాశాఖ అధికారులు రాందాస్ నాయక్, శ్రీనివాసులు, పిఈటి మాస్టర్లు, కౌన్సిలర్లు, ఇంఛార్జి లు, వార్డ్ అధ్యక్షులు , సభ్యులు,అనంబంధ సంస్థల అధ్యక్షులు, సభ్యులు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సర్వ జీవుల్లో ఉన్న ఆత్మ చైతన్య స్వరూపమే సాయి నాథుడు





అగ్ని న్యూస్,మార్కాపురం: సర్వ జీవుల్లో ఉన్న ఆత్మ చైతన్య స్వరూపమే సాయి నాథుడని ప్రముఖ ప్రవచనకర్త మైనంపాటి ప్రసాద్ తెలిపారు.నెహ్రూ బజార్ లోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరం నందు మైనంపాటి ప్రసాద్ సాయిబాబా అవతార ప్రకటన గురించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిబాబా అంటే సాయిబాబా ఆరడుగుల రూపం కాదని సర్వజీవులలో ఉన్న చైతన్య స్వరూపం, ఆత్మ స్వరూపమే సాయినాథుడని అన్నారు. బాబా మనుషులనే కాక ప్రతి జీవిని ప్రేమించే వాడని, ఎటువంటి తారతమ్యం లేకుండా అందరినీ ప్రేమించడమే సాయి తత్వమని, ఏ జంతువుకు ఆహారం పెట్టిన తనకు ఆహారం పెట్టినట్లుగా బాబా చెప్పే వారని తెలిపారు.సర్వ జీవులలో భగవంతున్ని చూడడమే సాయి తత్వం బాబా, గణపతిగా, శివునిగా, రామునిగా,కృష్ణునిగా,ఆంజనేయ స్వామిగా,దత్తునిగా అనేకరూపాలలో భక్తులకు దర్శనం ఇచ్చారన్నారు సాయినాధుడు సకల దేవతా స్వరూపుడు అని తెలిపారు. ఈ కార్యక్రమం అధ్యక్షులు పేరం సత్యనారాయణ, కార్యదర్శి గోపాలుని హరిహర రావు,కోశాధికారి పి వి ఎల్ ఎన్ వి నాగరాజులు పర్యవేక్షించారు.

## వాలంటీర్లు సమ్మె లో పాల్గొనడం లేదు

**- ఎంపిడిఓ రాజ్ కుమార్**



అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో వాలంటీర్ లు ఎవరు కూడా సమ్మెలో పాల్గొనడం లేదని ఎంపిడిఓ రాజ్ కుమార్ తెలిపారు.వారు సమ్మెలో నోటీసు కూడా ఇవ్వలేదనీ అందరూ యధావిదధిగా వారి పనులలో వారు కొనసాగుతారని మండల ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఆయన తెలిపారు.

## 6,7 న గొర్రెలకాపరుల సమస్యలపై అవగాహన తరగతులు



అగ్ని న్యూస్, పెద్దారవీడు: జనవరి 6 ,7 తేదీలలో గొర్రెలు కాపరుల సంఘం ఆధ్వర్యంలో గొర్రెల కాపరుల సమస్యలు, ప్రభుత్వ విధానాలు అనే అంశాలపై అవగాహన తరగతులు చీమకుర్తిలో జరగనున్నాయని వాటిని జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి తోట తిరుపతరావు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దారవీడులో మంగళవారం కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవగాహన తరగతులలో గొర్రెల కాపరులు సమస్యలు చర్చించడం జరుగుతుందని, ప్రధానంగా ప్రతి గ్రామంలో బోర్లు వేసి నీటి తొట్లు కట్టించాలని, దానికి కావలసిన నిధులు జడ్పీ నుండి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని ,పశువుల మేత భూములు కాపాడాలని, 50% సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, పశు బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, ఏపీ గొర్రెలు,మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కమిటీ తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి తోట తిరుపతరావు జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మ న బోయిన శివయ్య, నాలి కా శ య్య, సంఘ సభ్యులు పుచ్చకాయల బాలయ్య ఎం రాజులు బత్తుల ఎల్లయ్య కోర్టు చిన్నరాజు ఎం మావులయ్య భక్తుల కోటయ్య నాలి మూ గియ్య తదితరులు పాల్గొన్నారు.

## కాశీనాయన మహోత్సవం సందర్భంగా ఎడ్ల పోటీలు



అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని దేవరాజు గట్టు గ్రామంలో శ్రీ కాశీనాయన మహోత్సవం సందర్భంగా రెండు రోజులపాటు ఎడ్ల పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో సీనియర్స్ విభాగంలో వివిధ జిల్లాల నుంచి 14 ఎడ్ల జతలు పాల్గొన్న ఈ పోటీలలో మొదటి స్థానంలో ప్రొద్దుటూరు కి చెందిన దొరిషెల గురివిరెడ్డి ఎడ్లు 1812 అడుగులు లాగి 50 వేల రూపాయలు, రెండవ స్థానంలో టంగుటూరు కు చెందిన మక్కెన కోటేశ్వర రావు ఎడ్లు 1801 అడుగులు లాగి 35000 రూపాయలు గెలుచుకున్నాయి. లింగాయిపాలెం గ్రామానికి చెందిన యల్లం సాంబశివ రావు కి చెందిన ఎడ్లు 1742 అడుగులు లాగి 20 వెల రూపాయలు, టంగుటూరు కి చెందిన మక్కెన కోటేశ్వర రావు ఎడ్లు 1602 అడుగులు లాగి 10 వేల రూపాయలు రాచర్ల కు చెందిన బత్తుల బాలరాజు 1489 అడుగుల దూరం 5 వేల రూపాయలు గెలుచుకున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# డిమాండ్లను పరిష్కరించాలని ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె



అగ్ని న్యూస్,మార్కాపురం: డిమాండ్లను పరిష్కరించాలని ఇంజనీరింగ్ కార్మికులు మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సమ్మె ప్రారంభించారు.రాష్ట్రవ్యాప్తసమ్మెలో భాగంగా మార్కాపురం పురపాలక సంఘం దగ్గర ఇంజనీరింగ్ విభాగం సంబంధించిన కార్మికులు సమ్మెలో పాల్గొని వారు మాట్లాడుతూ ముఖ్యమైన డిమాండ్లు సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నప్పుడు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తానని అలాగే సమాన పనికి సమాన వేతనం ఇస్తామని మాట చెప్పి ఉన్నారు నాలుగున్నర సంవత్సరం గడిచిన ఇప్పటికి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఏ ఒక్క సమస్య పరిష్కారం అవ్వలేదు అందువల్ల గతించడం లేక ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటికార్మికులు సమ్మెకు వెళ్లడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ప్రకాశం జిల్లాఅధ్యక్షుడు కే సుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శి గొట్టమరి కృష్ణ,ఆరేపల్లి వెంకటరమణ, పాలువాది శ్రీనివాసులు, సింగ్, ఇసుకపల్లి కనకయ్య, ఎస్కె అల్లావులి, సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి రూబెన్, వైఎస్ఆర్సిపి నాయకులు కోటిరెడ్డి కూడా పాల్గొని సంఘీభావం తెలిపారు.

# వంగవీటి కి ఘన నివాళి



అగ్ని న్యూస్,మార్కాపురం: రాష్ట్ర కాపు ఉద్యమ నేత, దివంగత వంగవీటి మోహనరంగా రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని రాష్ట్ర కాపు సంఘం నాయకులు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం ఆయన సేవలను కొనియాడారు.స్వర్గీయ వంగవీటి రంగా 35వ వర్ధంతి కార్యక్రమం మంగళవారం ఉదయం పట్టణంలోని స్థానిక కాపు సంఘం భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు రఘుపతి శివ, పెంచికల కాశయ్య, మర్రి రమణ, ఇనుపకోళ్ళ నాగరాజు, తాడి బాలకృష్ణ మొత్తం ప్రసాద్ తిరుమలశెట్టి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



# కేతగుడిపి పై వాలిన కబ్జా దారులు

- రూ. లక్షల విలువచేసే ప్రభుత్వ భూమి స్వాహా

అగ్ని న్యూస్, తర్లుపాడు:తర్లుపాడు మండలం కేతగుడిపి పంచాయతీకి సంబంధించిన సర్వే నెంబర్ 211/1 లోగల 1.68 సెంట్లు,211/3లో గల 5 ఎకరాల భూమిని రెండు రోజులు సెలవురావడంతో ఆసరాగా తీసుకొని అధికారుల కళ్ళుకప్పి కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమిని ఇష్టానుసారంగా కబ్జాదారులు కబ్జా చేశారు. రెవిన్యూ యంత్రాంగం కన్నుగప్పి స్థానికేతరులు ఇష్టానుసారంగా చదనుచేసి ఆక్రమించారు.ఇదేమిటని ప్రశ్నించిన గ్రామస్థులపైబెదిరింపులకు పాల్పడుతున్నారు.ఇప్పటికే ప్రభుత్వ భూమి ని కొంతమంది బయట వ్యక్తులు కబ్జా చేసి ఉన్నారు. ఇది ఏమి కర్మ అని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమ గ్రామానికి సంబంధించిన భూమినిఅసైన్మెంట్ కమిటీ ద్వారా భూమి లేని నిరుపేద కుటుంబాలకు ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందని, ఈ విధంగా కబ్జాకు గురి కావడంతో నిరుపేద కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయని వారు పేర్కొంటున్నారు. ఈ సర్వే నెంబర్లు కాక మా గ్రామానికి సంబంధించిన ప్రభుత్వ భూమి ఎంతో కబ్జాకు గురికావడం ఏమిటని గ్రామ ప్రజలు వాపోతున్నారు.కబ్జాదారుని చెర నుండి విడిపించేలా రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## తహసీల్దార్ అబ్దుల్ హమీద్ వివరణ

కేతగుడిపి లో 211/1,211/3 ఆరు ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురి అయినట్లు తమ దృష్టికి వచ్చిందని తహశీల్దార్ తెలిపారు. బుధవారం పొలం మీదకు వెళ్లి వారిపై విచారించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రజా సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి
- ఎమ్మెల్యే కేపీ కి ఘన స్వాగతం పలికిన జడ్పీటీసీ బాపన రెడ్డి,ఎంపిటిసి రమేష్
- ప్రతి గడప లోని సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే కేపీ



అగ్ని న్యూస్, మార్కాపురం రూరల్: ప్రజా సంక్షేమమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గజ్జలకొండ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ ప్రతి గడప - గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి నాలుగున్నర ఏళ్ల పాలనలో అందించిన సంక్షేమ బుక్ లను అందించి ప్రభుత్వ పథకాల లబ్దిని వివరించడం జరిగింది. అనంతరం ఆయా వీధుల్లో స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులకు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ 2 శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి, ఎంపీడీవో తోట చందన, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా...ఉత్సాహంగా అడుదాం ఆంధ్ర కార్యక్రమం

పి.డి శీనారెడ్డి మాట్లాడుతూ  రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని 16 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల వరకు యువత యువకులందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం తో మానసిక ఉల్లాసం వస్తుందన్నారు. దీంతో పాటుగా ప్రతిభావంతులను వెలికి తీయడం  ఒక ప్రత్యేకత అని అన్నారు. ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య మాట్లాడుతూ ఆడుదాం  ఆంధ్ర కార్యక్రమం వల్ల యువతీ యువకులకు సంతోషం, ఆనందం, ఉల్లాసం వస్తుందని వారన్నారు.  ఈ ఆటలు పోటీల్లో క్రికెట్, కబడ్డీ, ఖో ఖో, బ్యాడ్మింటన్ వంటి ఐదు రకాల గేమ్స్ ఉన్నాయన్నారు. మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుంది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల వల్ల మళ్లీ ఆయనే ముఖ్యమంత్రి అవుతారన్నారు.కనీవినీ ఎదగని రీతిలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశానన్నారు. యువకులకు కిట్లను పంపిణీ చేశారు.ఈ  కార్యక్రమంలో తహసిల్దార్వెంకట కృష్ణారెడ్డి, మండలం విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు.డిప్యూటీ తాసిల్దార్  రాజేష్. వ్యవసాయ అధికారి బుజ్జి బాయ్.ఎంపీటీసీ గొట్టం వేణుగోపాల్ రెడ్డి, మూడమంచు రాజారావు,  యువజన విభాగ యూత్ అధ్యక్షులు దుగ్గెం దినేష్, సచివాలయ౦ం కన్వీనర్ గొట్టం శివరామకృష్ణరెడ్డి.పొందుగుల సుబ్బారెడ్డి. కాసు వెంకటరెడ్డి. పాఠశాల చైర్మన్ అల్లు గోవిందరెడ్డి.  నియోజకవర్గంసోషల్ మీడియా కన్వీనర్ ఒద్దుల లక్ష్మిరెడ్డి.సొంటి నాగార్జున రెడ్డి.పాఠశాల పీటి ఉపాధ్యాయులు దామోదర్ అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.















Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)